శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## కావలిలో కోడి పందాలు వద్ద ఘర్షణ...పలువురికి తీవ్ర గాయాలు



**కావలి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త** సంక్రాంతి సందర్భంగా కావలి పట్టణం 18వ వార్డు తు ఫాన్‌నగర్ మంగళవారం కోడి పందాలు వద్ద ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఐదుగురికి తీ వ్రంగా గాయాలవడంతో చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. స్థానిక ప్రజల సమాచారం మేంకు స్థానిక 18వ వార్డు తు ఫాన్‌నగర్‌లో ఒక వర్గం కోడిపందాలు ఆడుతుం డగా ఇంకో వర్గం మా ఇళ్ల వద్ద ఆడవద్దని అనగా దాడులకు దిగడం జరిగిందని తెలిపారు. ఈ దాడిలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా నలుగురికి గాయాలైనాయి. కావలి 18వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ శానం హరి ఏరియా వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. దాడి సంఘటన గూర్చి అడిగి తెలుసుకున్నారు. కోడి పందాలకు ఎటువంటి అనుమతులు లేవని పోలీసులు ఒక పక్క చెబుతున్నా పట్టణంలో కోడి పందాలు ఆడి ఘర్షణలు జరగడం తీవ్ర చర్చనీయాంశమైంది.

## యువత క్రీడల్లో రాణించాలి




**అనుమసముద్రంపేట ,జనవరి16,ప్రభాతవార్త :** యువత క్రీడల్లో రాణించాలని ఏఎస్‌పేట మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానిబాష పేర్కొన్నారు. మండలంలోని అనుమసముద్రం గ్రామ యువకులు ఏర ఆపటు చేసిన వినాయక క్రికెట్ టోర్నమెంట్ బహుమతులు ప్రధానోత్స వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలొన్నారు. ఈసందర్భంగా క్రికెట్ టోర్నమె ంట్‌లో మొదటి బహుమతిగా విజేతలకు 20వేల రూపాయలు పారితోషికం , షీల్డ్‌ను మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని బాషా అందజేశారు. వినాయక క్రికెట్ టోర్న మెంట్ కమిటీ సభ్యుల పిలుపుమేరకు అతిథులుగా విచ్చేయసిన ప్రముఖ వైద్యులు ప్రణీత్, అనుమసముద్రం గ్రామ ఉపసర్పంచ్ షేక్ షేరాజ్‌అలీ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని క్రీడాపోటీల్లో పాల్గొని ఓడిపోయినప్పటికీ నిరాశ చెందకుండా తిరిగి గెలుపుకోసం ప్రయ త్నించాలని , పట్టుదల ఉంటే తప్పక గెలుపు సాధ్యమన్నారు. క్రీడల్లో ప్రనతి ఒక్కరూ స్నేహపూరి తంగా ఆటలు ఆడాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు , యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి ఎద్దుల బండిని బహుకరించిన రామకృష్ణ



**నెల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త- వైద్యం** మంగళవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రాజమహేంద్రవరానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గోలి రామకృష్ణ, రాము, మాచన సతీష్, బత్తిన విజయ్‌కుమార్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఎద్దులబండిని బహుకరించారు.

## ఘనంగా రాజరాజేశ్వరి అమ్మవారి పారువేట మహోత్సవం



**నెల్లూరు,జనవరి16 ప్రభాతవార్త-విద్య** కనుమపండుగ సందర్భంగా మంగళవారం నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ మ్మవారికి విషేషపూజలను నిర్వహించారు. అనంతరం తోటలో పారువేటను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కొలపర్తి రమేష్ దంపతులు వ్యవహరించారు. కాగా పారువేటలో దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదాల స్వీకరించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రత్నం జయరాజ్, ఆలయ కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గండూరుపల్లిలో శ్రీ రామ అక్షింతలు పంపిణీ



**గండూరుపల్లి(రాపూరు),జనవరి16ప్రభాతవార్త** మండలంలోని గండూరుపల్లి గ్రామంలో మంగళవారం ఆయోధ్యలోని శ్రీ రామ మందిరం వారు పంపిణీ చేసిన శ్రీరామ అక్షింతలను గ్రామంలో ప్రతి గృహానికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు రామభక్తులుస్వామి వారి అక్షింతలను తలపై పెట్టుకోని జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి శ్రీ రామునిఅక్షింతలు,రామాలయం ప్రారంభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బందువులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## రాపూరులో వైభవంగా శ్రీ.శ్రీ.శ్రీ అయ్యప్ప స్వామి మకరజ్యోతి

**రాపూరు, జనవరి16ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ.శ్రీ.శ్రీ మహావిష్ణువు,శ్రీ.శ్రీ.శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయం వద్దసోమవారం మకర సంక్రాతి పర్వదినం సందర్భంగా మకరజ్యోతి దర్శనం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అయ్యప్ప స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శబరిమలైలో జ్యోతి దర్శన సమయంలో ఆలయం వద్ద ప్రత్యేకంగా పెద్ద ఎత్తున కర్పూరంతో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.



స్వామి వారి ఆలయం వద్ద వెలిగించిన స్వామి వారి జ్యోతిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

**అనంతసాగరం,జనవరి16,ప్రభాతవార్త :** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఏఎస్‌పేట మండల జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ పేర్కొన్నారు. ఆమె మంగళవారం మండలంలోని శ్రీకొలను గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హనుమాన్ యూత్ నిర్వహించిన శ్రీకోదండరామస్వామి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో ఫైనల్‌లో గెలుపొందిన శ్రీకొలను హోం టీమ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ కప్పు, నగదను బహూకరించి అభినందించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి నాయకులు అంబవరపు కోటిరెడ్డి, రాజవోలు సొసైటీ చైర్మెన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి , వైసిపి నాయకులు , యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైల్వే పోలీసుల విస్తృత తనిఖీలు



**నెల్లూరు క్రైమ్, జనవరి 16, ప్రభాతవార్త** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తుతో పాటు రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా రైళ్లలో అక్రమంగా మద్యం కాని మాదక ద్రవ్యాలు గాని, డబ్బు గాని తరలించే అవకాశాలు ఉన్నాయని భావించి నెల్లూరు రైల్వే పోలీసులు గత రెండు రోజులుగా ప్రధాన రైల్వే స్టేషన్‌తో పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇకపై కూడా ఈ తనిఖీలు గుంతకల్లు ఎస్ఆర్‌పీ కే.చౌడేశ్వరి ఉత్తర్వుల మేరకు నెల్లూరు రైల్వే సీఐ కే.భుజంగరావు, ఎస్సైలు ఎన్.హరిచందన, మాలకొండయ్యలు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. తరచూ నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.



# సంస్కృతి , సాంప్రదాయాలను మరిచిపోరాదు




**కోవూరు జనవరి 16 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ మరిచిపోకుండా సంస్కృతి, సాంప్రదాయాల పట్ల ఇటువంటి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని నాబార్డు డీడీఎం రవిసింగ్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ ప్రాంతంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు పెద్దఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో చిన్నారులు సైతం ముందుకు వచ్చి ముగ్గులు వేయడం అభినందనీయమన్నారు. మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 8 వండర్స్ యూత్ ఆధ్వర్యంలో వివేకానంద యువజన సంఘం సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించం ఇదతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యంగా ముగ్గులు వేసి ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేయడం అభినందనాయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొల్లారెడ్డి సునీల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, 8 వండర్స్ యూత్ ప్రెసిడెంట్ దాడి శ్రీనివాసులునాయుడు, కార్యదర్శి పెరమారెడ్డి సురేష్‌రెడ్డి, వివేకానంద యువజన సంఘం గౌరవాధ్యక్షులు మారంరెడ్డి విక్రమ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వేమారెడ్డి శరత్‌కుమార్‌రెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి కింద ఈగ మానసకు 10 వేలు రూపాయలను మారంరెడ్డి వంశీధర్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా ద్వితీయ బహుమతి విజేత చౌటూరు రాజేశ్వరికి 9 వేల రూపాయలను మారంరెడ్డి విక్రమ్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా తృతీయ బహుమతి ఊకోటి మధుశ్రీకి రూ. 8 వేలను పొన్నవోలు సుధీర్‌రెడ్డి అందజేశారు. నాల్గవ బహుమతి కింద చలంచర్ల సుశీలకు 7 వేల రూపాయలను కొల్లారెడ్డి వెంకురెడ్డిలు అందజేశారు. మొత్తం 10 బహుమతులను నిర్వాహకులు దాతల సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరేంద్రరెడ్డి, శివప్రసాద్, శంకర్, కృష్ణ, శేషయ్య, తదితరులు ఉన్నారు.

# కులమతాలకు అతీతంగా నిర్వహించుకోవడం అభినందనీయం



**నెల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త – వైద్యం** కులమతాలకు అతీతంగా సంక్రాంతి పండుగను జరుపుకోవడం అభినందనీయమని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా కనుమ పండుగ రోజు మంగళవారం నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్ నెల్లూరు బాలాజీ నగర్, మసీద్ సెంటర్ వద్ద టీడీపీ సీనియర్ మహిళా నేత షమీమ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ బహుమతుల అందజేత కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇందుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి పొంగూరు నారాయణకు స్థానిక ప్రజలు, టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ కార్పొరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి, స్థానిక డివిజన్ నాయకులతో కలిసి మహిళలు చూడచక్కనైన ముగ్గులను ఆయన వీక్షించారు. అనంతరం ఏర్పాటు సమావేశంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొం గూరు నారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పర్వది నాన్ని పురష్కరించుకుని గత 18 సంవత్సరాల నుంచి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్న టీడీపీ సీని యర్ మహిళా నేత షమీమ్‌ను అభినందించారు. కులమతాలకతీతంగా ఈ ప్రాంతంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించుకుంటున్న స్థానికులను కొని యాడారు. అన్ని పండుగలను ఇలాగే ఐకమత్యంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 15 డివిజన్ అధ్యక్షులు కేపీ చౌదరి, ఇన్‌ఛార్జీ కమ్మ కళ్యాణి, మాజీ కార్పొరేటర్ అంచూరు శ్రీనివాసులు, జానకి, యూనిట్ ఇన్‌ఛార్జీ బషీర్, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలువాయమ్మ తల్లి...కరుణించమ్మ

**కలువాయి జనవరిఆ 16 ప్రభాతవార్త** చక్కని తలి..... శ్రీకలువాయమ్మ... కరుణించమ్మ అంటు భక్తి పారవశ్యంతో భక్తులు అమ్మవారిని ధ్యానిస్తు దర్శించుకున్నారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి గ్రామోత్స వ కార్యక్రమాన్ని నిర్వహకులు వైభవంగా నిర్వహించారు. శ్రీకలువాయమ్మ అమ్మవారితో పాటు తన సోదరి,సోదరుడైన మాతమ్మ తల్లి పోతురాజు ఉత్స వ మూర్తులను కూడా విశేషంగా అలంకరించి గ్రామోత్స వం ప్రధాన ఆకర్షణీయంగా నిలిచారు. భక్తులు పెద్దఎత్తున పాల్గోని అమ్మవారికి పూజలు చేశారు. ఇందులో భాగంగా గ్రామంలో మహిళలు సామూహిక దీపహారతి నిర్వహించా గ్రామో త్స వానికి ముందుగా అమ్మవారికి దీప హారతులతో జేజేలు పలుకుతు అమ్మవారికి స్వాగతం పలికారు.సంక్రాంతి పండుగనాడు ప్రతి సంవత్స రం సాంప్రదాయంగా నిర్వహించే ఈకార్యక్రమానికి అమ్మవారి ఆశీస్సు లతోపాటు భక్తుల సహకారం తో ఈకార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరుగు తుందని ఆలయ నిర్వాకులు పూజారు తెలిపారు. అదే విధంగా శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి గ్రామోత్స వాన్ని సంక్రాంతి సందర్భంగా ఘనంగా నిర్వహించా రు.ఈకార్యక్రమంలో జడ్పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు రాజశేఖర్‌రెడ్డి గ్రామస్తులు పాల్గోన్నారు.



# కలుగోళమ్మ తల్లి కావలిని కాపాడమ్మ !



**కావలి, జనవరి 16 ప్రభాతవార్త** కావలి గ్రామ దేవత శ్రీ కలుగోళ శాంభవి మాత గ్రామోత్సవం పోలీసుల భారీ బందోబస్తు మధ్య ప్రశాంతంగా మంగళవారం సాయంత్రం ఆలయానికి చేరుకుంది. సంక్రాంతి పర్వది నాన్ని పురస్కరించుకుని గ్రామదేవత కలుగోళ శాంభవి గజమాలల, విద్యుత్ దేదీప్యమాన అలంకారాల మ ధ్య సోమవారం రాత్రి 12 గంటలపైన గ్రామోత్సవం సాగింది. స్థానిక మానస సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ గ్రామోత్సవం మేళతాళాలు, బాణాసంచా శబ్దాలు, గొల్లావుల ప్రదర్శనలు, కోలాటాలు, వాయిద్యాల నడు మ, పోతురాజు విన్యాసాలతో ప్రశాంతంగా అమ్మవారు ఆలయానికి చేరుకున్నారు. మానస సెంటర్ నుంచి పెద్ద పవని రోడ్డు, విష్ణాలయం, పాతవూరు, రైల్వే రోడ్డు, ట్రంకురోడ్డుల మీదుగా గ్రామోత్సవం సాగింది. 'కలుగోళమ్మా కావలిని కాపాడమ్మా' అంటూ అమ్మవారిని మోస్తున్న మోతగాళ్లు ప్రార్ధించారు. కిక్కిరిసిన భక్తుల హోరులో గ్రామోత్సవం సాగింది. రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నేత దగుమాటి వెం కట కృష్ణారెడ్డి, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్, సుగుణమ్మ దంపతులు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవ రాజు వెంకట మల్లికార్జున కృష్ణమోహన్, అధికారులు, పట్టణంలోని ప్రముఖులు కలుగోళ శాంభవి ఆలయంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, పూజారులు ఈ నేతల్ని సత్కరించారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి ఒంటి గంట దాకా భక్తులు అమ్మవారిని క్యూలో దర్శించుకు న్నారు. ఆలయం వెలుపల పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేశారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి ఆలయం వరకు పోలీసులు బ్యారి కేడ్లు నిర్మించి ప్రముఖుల వాహ నాలకు మాత్రమే రాకపోకలకు అనుమతి ఇచ్చారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ రాజేష్‌ల ఆధ్వర్యంలో పోలీసులు భారీగా తరలివచ్చి బందోబస్తు చర్యలు చేపట్టారు.



**తెలుగు రాష్ట్రాలలో గ్రామోత్సవం ప్రత్యేకం...**

తెలుగు రాష్ట్రాలలోనే కావలి కలుగోళ శాంభవి మాత గ్రామో త్స వాన్ని మోతగాళ్లు మోస్తూ 24 గంటల పాటు భక్తులకు అమ్మవారిని దర్శించుకునేలా చేయడం ఒక ప్రత్యే కతను సంతరించుకుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కవసరాజు వెంకట మల్లికార్జున కృష్ణమోహన్ తెలి పారు. వేలాది మంది భక్తులు క్యూలో అమ్మవారిని దర్శించుకుని తరిస్తారన్నారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా కలుగోళ శాంభవిని భక్తులు పూజిస్తారన్నారు. అంతేకాకుండా సినిమా హాల్ రోడ్డువిద్యుత్ దేదీప్యమాన దేవుళ్ళ కటౌట్లతో అలరారడంఇక్కడ ప్రత్యేకతను సంతరించుకుందన్నారు.

# వైభవంగా తెప్పోత్సవం







# బోడిగాడి తోట వద్ద పెద్దల పండుగ











## షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు విడుదల హర్షనీయం



**బుచ్చి జనవరి 16ప్రభాతవార్త :** కోవూరు షుగర్‌ఫ్యాక్టరీ కార్మికులకు, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఈనెలాఖరుకల్లా విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వడం హర్షనీయమని కోవూరు షుగర్ ఫ్యాక్టరీ జెఎసి కన్వీనర్, ట్రేడ్ యూనియన్ నాయకులు బిట్రగుంట నారాయణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతు ఏప్రభుత్వం చేయని విధంగా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కృషితో షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు 22.34 కోట్లు ఇస్తామని ప్రకటించడం కార్మికులకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకి, కోవూరు నియోజకవర్గ యువజన నాయకులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డికి, వ్యవసాయమండి ఛైర్మన్ దొడ్డలం రెడ్డి నిరంజన్‌బాబురెడ్డికి, రామిరెడ్డి మల్లికార్జునరెడ్డికి, నలుబోలు సుబ్బారెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కార్మికుల నాయకులు ఎం.వి రమణయ్యకి, ఎన్.వెంకయ్యకి, కె.రాఘవయ్యకి, పి . శ్రీనివాసులుకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## రైలు పట్టాలపై మహిళ మృతదేహం

**బిట్రగుంట, జనవరి 16 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని పడుగుపాడు-రైల్వే స్టేషన్‌ల మధ్య కి.మీ.176/9-7 ల మధ్య ఎగువ లైన్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం కనుగొన్నట్లు జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. 50 -55 సంవత్సరాల మధ్య వయసు వుంటుందని, ఎర్రని అంచు కలిగి, బులుగు కలర్ డిజైన్ కలిగి సిమెంట్ రంగు చీర ధరించి వున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారులకు పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారం అందిస్తాం



**బిట్రగుంట, జనవరి 16 ప్రభాతవార్త :** బిట్రగుంటలో ఫుట్‌బాల్ క్రీడకు పూర్వవైభవం తెచ్చేందుకు ఫుట్‌బాల్ క్రీడాకారులకు పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారం అందిస్తామని ట్రస్ట్ ఛైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావు చెప్పారు. మండల కేంద్రమైన బిట్రగుంటలోని లిటిల్ ఇంగ్లాండ్ క్రీడా మైదానంలో సోమవారం పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ క్రీడల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. బిట్రగుంటలో ఫుట్‌బాల్ క్రీడకు ఎంతో అనుబంధం వుందన్నారు. ఈ క్రీడలో రాణించిన వారు ఉద్యోగాలు పొందడమే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చారన్నారు. ఫుట్‌బాల్ క్రీడకు సరైన వసతి లేక క్రీడాకారులకు ప్రోత్సాహం కరవైందన్నారు. తమ ట్రస్ట్ తరపున ఫుట్‌బాల్ క్రీడను ప్రోత్సహించేందుకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. స్కూళ్లల్లో, కళాశాలలో విద్యకు ప్రాధన్యత ఇవ్వడం వల్ల విద్యార్థులు ఆట పోటీలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల మానసిక వత్తిడికి గురవుతున్నారన్నారు. అనంతరం ఆయన తన సతీమణి పసుపులేటి సుగుణమ్మ, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడులతో కలిసి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. విజేతగా సుధా మెమోరియల్ టీమ్‌కు లక్ష రూపాయలు, ట్రోఫీని అందించగా, రన్నర్స్‌గా త్రిపుర కనస్ట్రక్షన్స్ హైదరాబాద్ టీముకు 50 వేల రూపాయలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ సీనియర్ క్రీడాకారులు, పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రాన్ని సందర్శించిన కాండ్ర సతీష్‌నాయుడు

**బిట్రగుంట, జనవరి 16 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రాన్ని కాండ్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు కాండ్ర సతీష్‌నాయుడు తన మిత్ర బృందంతో సందర్శించారు. గడిచిన రెండున్నర సంవత్సరాలుగా ప్రతి నెల 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణ చేయడంతో పాటు తాగునీటికి సొంత నిధులతో వసతులు కల్పించారు. ఆదరణ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారి యోగక్షేమాలను తెలుసుకుని అవసరమైన సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. సతీష్‌నాయుడు దంపతులను నిర్వాహకులు సింహాద్రిరావు దంపతులు సత్కరించారు.

## జీవితాంతం 18వ వార్డు ప్రజలకు సేవలందిస్తాం



**కావలి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త :** మాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ మా వెన్నంటి వున్న కావలి పట్టణ 18వ వార్డు ప్రజలకు జీవితాంతం సేవలందిస్తామని స్వర్గీయ వంగవీటి రంగా విగ్రహ కమిటీ సభ్యులు, టీచర్ శానం కృష్ణ, దివ్యప్రణీత దంపతులు తెలిపారు. కావలి పట్టణ 18వ వార్డులో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని శానం కృష్ణ, దివ్యప్రణీత దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం దాదాపు వెయ్యి మందికి బిర్యానీతో అన్నదానం చేశారు. అలాగే వెయ్యి మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శానం కృష్ణ దంపతులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వార్డులో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా వార్డు ప్రజలకు, ముస్లిం సోదరులకు అన్నదానం నిర్వహించామన్నారు. మహిళలు చీరలు పంపిణీ చేశామన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు, మ్యూజికల్ నైట్‌లు, అన్నదానం, చీరలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ వార్డులో ఎవరికి కష్టం వచ్చినా అండగా వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానం కృష్ణ మిత్ర బృందం, అలి, షాకీర్, వలి, జలీల్, గౌస్, షాహుల్, నారాయణ, కుటుంబ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఇనమడుగులో స్లో బైక్ రేస్ పోటీలు



**కోవూరు జనవరి 16 ప్రభాతవార్త :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని నడి వీధి వద్ద మంగళవారం పోలేరమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో యువకులకు స్లో బైక్ రేసింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 80 మంది పాల్గొనగా అందులో మహిళలు ఉండడం కూడా గమనార్హం. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతితో పాటు ప్రత్యేక బహుమతులు కూడా నిర్వాహకులు పంపిణీ చేశారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి యువకులు అధిక సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో అన్నదానం



నెల్లూరు, జనవరి16 ప్రభాతవార్త-విద్య కనుమ పండుగను పురస్కరించుకుని నగరంలోని స్థాని క సిఆర్‌పి డొంకలో వెలసిఉన్న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ఆలయ వంశపారంపర్య దర మ్మకర్త పిటి జగన్నాథం ఆధ్వర్యంలో అమ్మ వారికి విశేష అభిషేక సహస్రనామ అర్చనలు, పుష్పాభిషేకాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వ హించారు. అనంతరం భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా పిటి జగన్నాథం మాట్లాడుతు స్థానిక ప్రజల కోరిక మేరకు తమ తండ్రి పిటి శ్రీనివాసన్ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం నిర్మించటం జరిగిందన్నారు. అప్పటి నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏటా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు.

## కృష్ణారెడ్డి జన్మదినానికి పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ




**కావలి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త :** రైతు నాయకులు రామిరెడ్డి కృష్ణారెడ్డి 58వ పుట్టిన రోజు సందర్భంగా కావలి జొన్నాయిగుంట రోడ్డులో వున్న సీతాలక్ష్మి మోడరన్ రైస్ మిల్ వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు, కార్మికులు, సన్నిహితులు కేక్‌ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు. కృష్ణారెడ్డిని దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరుపేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి రామిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడారు. పుట్టిన రోజు వేడుకలకు దూరంగా వుండే నేను నా అభిమానులు, కార్మికులు, రైతు సోదరుల కోరిక మేరకు పుట్టిన రోజు జరుపుకుని పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగిందన్నారు. నన్ను నమ్ముకున్న అభిమానులకు, కార్మికులకు, రైతు సోదరులకు ఎల్లవేళలా అండగా వుంటానన్నారు. గతంలో కలుగోళమ్మ తల్లికి పూజలు నిర్వహించడంతో పార్టీలు అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రులు కావడం జరిగిందని తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఇటీవల కలుగోళమ్మ తల్లికి కుంకుమ పూజ నిర్వహించామన్నారు. నా అభిమానులు, స్నేహితులు, కార్మిక సోదరులతో చర్చించుకుని ఏ పార్టీకి మద్దతు ఇచ్చేది తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు వాకా శ్రీనివాసులురెడ్డి, కార్మిక నాయకులు ఉప్పాల బ్రహ్మయ్య, ఉప్పాల తిరుపతి, మాతిన రమణయ్య, మాతిన శ్రీహరి, మాతిన వెంకటేశ్వర్లు, కాటా శంకర్‌రెడ్డి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## తిక్కవరంలో రక్తదాన శిబిరం




**మర్రిపాడు, జనవరి16, ప్రభాతవార్త :** మండలంలోని తిక్కవరం ఎంపియుపి స్కూల్లో మంగళవారం ఇనకుర్తి నాగార్జున జ్ఞాపకార్థం ఇండియన్ రెడ్‌క్రాస్ సహకారంతో నాగార్జున మిత్ర మండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మర్రిపాడు మండలాధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులునాయుడు , మర్రిపాడు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ గోపినాథ్ లు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గత పది సంవత్సరాల నుండి ఒక స్నేహితుడి కోసం నిర్వహించడం అభినందనీయమన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల యువత తిక్కవరం గ్రామ యువతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కట్ట ప్రాంతమైన ఇటువంటి గ్రామాల్లో రక్తదాన క్యాంప్‌లు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. మర్రిపాడు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ ఈప్రాంతంలో డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ జ్వరాలు ఎక్కువగా వస్తుంటాయని, రక్తకణాలు తగ్గినప్పుడు రక్తం కావాల్సి వస్తుందన్నారు. ఇలాంటి రక్తదాన క్యాంప్‌లు పెట్టడం ద్వారా మనకు రక్తం సులభంగా అందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేస్తే చాలా ఆరోగ్యంగా ఉంటారన్నారు. మారుమూల ప్రాంతమైన ఇటువంటి గ్రామాల్లో యువతకి రక్తం ఇచ్చే అంత చైతన్యం రావడం చాలా అభినందనీయమన్నారు. వైసిపి మండల యువత అధ్యక్షులు చంద్ర నారాయణస్వామి ఇనకుర్తి నాగార్జున మిత్రమండలి సభ్యులు గంగినేని విజయ్‌కుమార్, బత్తిన సుధాకర్, బోయపాటి నాగేశ్వరరావ్‌లు మాట ఆలడుతూ తమ గ్రామం చుట్టప్రక్కల గ్రామాల యువత సహకారంతో గత పది సంవత్సరాల నుండి రక్తదాన శిబిరం ఒక స్నేహితుడి కోసం ప్రతి సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సహకరిస్తున్నారన్నారు. ఇలాంటి క్యాంప్ లు నిర్వహించడం వలన రెడ్‌క్రాస్ సొసైటీ వారు తమకు సులభతరంగా రక్తం అందిస్తున్నారన్నారు. తమ గ్రామంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల వారికి అనేకసార్లు రక్తం ఇప్పించామన్నారు. ఈశిబిరంలో రక్తం దానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో 53మంది తమ రక్తాన్ని దానం చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి మధుసూధన్, , వైసిపి సేవాదళ్ జిల్లా జాయింట్ సెక్రటరీ చంద్ర నారాయణస్వామి, గోవర్ధన్, ఇనకుర్తి నాగారు ్జన మిత్ర మండలి సభ్యులు గంగినేని విజయ్‌కుమార్, బోయపాటి నాగేశ్వరరావ్, బత్తిన సుధాకర్, గంగినేని నరేష్, , రాటకొండ వినోద్, రాటకొండ భవదీప్, పవన్, సింహాద్రి , భాస్కర్, అరవింద్, జి.ప్రసాద్, రక్తదాతలు , యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముగ్గులపోటీలో విజేతలకు బహుమతులు



**వింజమూరు ,జనవరి16, ప్రభాతవార్త :** వింజమూరు మండలం బుక్కాపురంలో సంక్రాంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. స్థానిక ఉపసర్పంచ్ కాటం రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి వైసిపి నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి ,బసిరెడ్డి జయంత్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు వనిపెంట హైమావతి, బసిరెడ్డి సుమలత బహుమ తులు అందజేశారు. మొదటి బహుమతి మల్లెల జ్యోతి కి 5116రూపాయలు, ద్వితీయ బహుమతి ముదిరెడ్డి సుధారాణికి 3116, త ృతీయ బహుమతి ద్రోణాదుల సుమలతకు 2116రూపాయలు అందజేశారు. ఎంపిటిసి సభ్యులు ప్రసన్న, నాయకులు లక్ష్మీరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**వింజమూరు ,జనవరి16,ప్రభాతవార్త :** వింజమూరులోని ఎఎ వాడలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ మాశిలామణి వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ సంక్రాంతిని పురస్కరించుకొని పేదలందరూ సంతోషంతో పండుగను నిర్వహించుకోవాలన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ఆయన చూపిన మార్గంలో పయనించాలన్నారు. మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు గోచిపాతల ఆనంద్ మాట్లాడుతూ డాక్టర్ మాశిలామణి పేదల పట్ల ఎంతో ఉదారభావంతో వ్యవహరిస్తారని , క్రిస్మస్, సంక్రాంతి సమయాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జి.తిరుమలేశ్, జి.సాంబశివరావ్, జి.వెంగళరావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించిన అళహరి

**కావలి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త :** కావలి బీస్ (బలిజ ఎంప్లాయిస్ అసోసియేషన్ సేవా సమితి) ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగుల అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అడిషినల్ జనరల్ సెక్రటరీ కొండపల్లి శ్రీనివాసులు అళహరి సుధాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీస్ సభ్యులు చలపతి, తోట వెంకటేశ్వర్లు, పాశం శ్రీనివాసులు, పాశం రమేష్, అళహరి ఆదినారాయణమూర్తి, తిరుమల, కొండపల్లి శ్రీనివాసులు. నామాల చంద్రశేఖర్, రమేష్, జనసేన నాయకులు వెంకయ్య, సుధీర్, శరణ్, కృష్ణయ్య, శ్రీను, నవీన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం ప్రధానార్చకుడు కోటేశ్వర రావు శివైక్యం



**రాపూరు, జనవరి16ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ రామనాథేశ్వర స్వామి(శివాలయం), ప్రధానార్చకుడు కారంచేటి కోటేశ్వర రావు(80) సోమవారం శివైక్యం చెందాడు. శివాలయంలో ప్రధానార్చకునిగా గత 40 సంవత్సరాలుగా ఆయన రాపూరులోని శివాలయంలో స్వామి వారికి అనేక విధాలుగా సేవలు అందించారు. ఆలయ ప్రధానార్చకుడు శివైక్యం చెందాడు అన్న విషయం తెలుసుకున్న రాపూరులోని పలువురు రాజకీయ నాయకులు, మండలంలోని పలువురు భక్తులు మంగళవారం ఆయన భౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించారు.

## గుబ్బా రామయ్య పేరుతో పేదలకు వస్త్రదానం



**బుచ్చి జనవరి 16 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో దివంగత గుబ్బారామయ్య జ్ఞాపకార్ధం ఆయన కుమారుడు గుబ్బాసురేష్, కోడలు గుబ్బా శుకృత లక్ష్మీ పేదలకు వస్త్రదానం, స్టీల్ కంచాలు పంపీణి చేశారు. మహిళలకు చీరలు ,పురుషులకు లుంగీలు, సంచులు, బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతు సంక్రాంతి పురస్కరించుకొని మాతండ్రి గుబ్బారామయ్య జ్ఞాపకార్ధం ఈకార్యమ్రాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు 5 వందల మందికి స్టీలు కంచాలు, సంచులు, దుస్తులు పంపీణి చేయడం జరిగిందని, తనకు ఎంతో సంతృప్తిగా ఉందని ఆయన తెలిపారు.

## చిన్ననాటి స్నేహితుడితో మేకపాటి



**బుచ్చి జనవరి 16 ప్రభాతవార్త :** ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బుచ్చిరెడ్డిపాళెంలో తన బాల్య స్నేహితుడు ఇనుగూరు బాలయ్యను కలిశారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఇద్దరు స్నేహితులు కలుసుకొని కొంత సేపు ముచ్చటించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు ఎంతో మధురమైనవని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఇనుగూరు బాలన్న తనకు బాల్యస్నేహితుడని తామంతా ఒకే పాఠశాలలో చదువుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని సన్మానించగా ఆయన తిరిగి బాలయ్యను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఇనుగూరు సుబ్బారావు, తదితరులున్నారు.

## జనసేన పార్టీ ఆద్వర్యంలో మనవూరు,మన ఆట

**సీతారామపురం జనవరి 16 ప్రభాతవార్త :** జనసేనపార్టీ మనవూరు, మన ఆట కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్దానిక ఎల్‌బిఆర్ కళాశాల ప్రాంగణంలో ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ బోగినేని కాశీరావు ఆద్వర్యంలో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మండల స్ధాయిలో పాల్గోన్న 82 మంది మహిళలకు నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రధమ బహుమతి పి.సుష్మా, ఎల్‌ఇడి టివి, ద్వితీయ బహుమతి వసంతకు గ్యాస్ స్టౌవ్, తృతీయ బహుమతిగా నవీనాకు మిక్సినీ అందజేశారు. అదే విధంగా పోటీలో పాల్గోన్న ప్రతి ఒక్క మహిలకు కన్సొలేషన్ బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు బోగినేని కాశీరావు, రేంద్ర ,శ్రీనివాసులు, సీతారామపురం పంచాయితీ సర్పంచ్ కొడవటి కంటి బాగ్యమ్మ, మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, నాయకులు వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ కార్యకర్తలు, టిడిపి పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## రామిశెట్టి వెంకట సుబ్బారావుని సత్కరించిన స్నేహ యూత్

**కావలి రూరల్, జనవరి 16 ప్రభాతవార్త :** కావలి కల్వవల్లి శ్రీ కలుగోళ శాంభవి దేవి అమ్మవారి ఉత్సవాలలో భాగంగా స్థానిక వెంకటేశ్వర థియేటర్ వద్ద స్నేహ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని పలు సినీ ఈవెంట్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామిశెట్టి వెంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ రామిశెట్టి వెంకట సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనను స్నేహ యూత్ సభ్యులు, సినీ కళాకారులు సాదరంగా ఆహ్వానించి దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రామిశెట్టి వెంకట సుబ్బారావు కుటుంబ సమేతంగా శ్రీ కలుగోళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి కృపా కటాక్షాలతో కావలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వుండాలని తెలిపారు. అమ్మవారి ఉత్సవాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యనిర్వాహకులు మెతుకు రాజేశ్వరి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన కెఎస్‌ఆర్ ఫౌండేషన్



**అల్లూరు, జనవరి 16 ప్రభాతవార్త :** కెఎస్‌ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో సంక్రాంతి పండుగ రోజున పేదలకు వస్త్రాలను కెఎస్‌ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కందల రాజారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కెఎస్‌ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కందల రాజారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ట్రస్ట్ ద్వారా పేదలకు అనేక సేవలు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఇటీవల కాలంలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ రోజున సుమారు వంద మంది పేదలకు వస్త్రాలు పంపిణీ చేయడం సంతోషంగా వుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జోసఫ్, విజయ్, కమల్‌సింగ్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగంగుంటలో మహిళలకు చీరలు పంపిణీ



**అనంతసాగరం ,జనవరి16, ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంటలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం మాజీ ఎన్‌సిబి ఛైర్మెన్ మెట్టుకూరు ధనుంజయ్‌రెడ్డి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వగ్రామమైన లింగంగుంటలో ఏఆట సంక్రాంతి పండుగకు మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనవాయితీ అన్నారు. ఈకార్యక్రమంలో మెట్టుకూరు కుటుంబ సభ్యులు , నాయకులు పాల్గొన్నారు.

## సొసైటీ అద్యక్షులు వీర్రరాఘవరెడ్డిని కలిసిన ముస్లీం మైనార్టి నాయకులు



**చేజర్ల జనవరి 16 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చేజర్ల వైఎస్‌ఆర్ పార్టీ సీనియర్‌నాయకులు సొసైటీ అద్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డిని ముస్లీం మైనార్టీనాయకులు మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలిసిన వారిలో వైఎస్‌ఆర్ సిపి పార్టీనాయకులు జిల్లా వైఎస్‌ఆర్‌సిపి సేవాదళ్ ప్రధానకార్యదర్శి షేక్ సిరాజ్‌ద్దీన్, షేక్ నజీర్, షేక్ కాలేషా, షేక్ సుకూర్, షేక్ సుభానీ తదితర నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసి నటువంటి వారికి వీరరాఘవరెడ్డి ధన్యవదాలు తెలిపారు.

## వాసవి క్లబ్ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు



**బుచ్చి జనవరి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని వాసవీ క్లబ్ ఆద్వర్యమంలో కోలహలంగా ముగ్గుల పోటీలు నిర్వంచారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆర్యవైశ్య ప్రముఖులు ఎం.వి శేషయ్య, సీని యర్నాయకులు ఇనుగూరు బాలయ్య, గుబ్బా లక్ష్మీనారాయణ వ్యవహారించారు. జోన్ చైర్మన్ సోల్లేటి ప్రభాకర్, ప్రెసిడెంట్ గాదంశెట్టి శ్రీనివాసులు, సెక్రటరీ మలేపాటి రవికుమార్, ట్రెజరర్ బచ్చు సుబ్బారావు, మాజీ ప్రెసిడెంట్ కారంశెట్టి ప్రసాద్ ఆద్వర్యంలో ఈకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎం.విశేషయ్య మాట్లాడుతు సంక్రాంతి సందర్బంగా వాసవీ క్లబ్ వారు ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ పోటీల వల్ల వారిలో సృజనాత్మకతను వెలికి తీయవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో శేషయ్య, సి.వి.ఆర్, నారాయణ పాల్గోన్నారు. జడ్జిగా అనుమాలశెట్టి నీరజ వ్యవహారించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో అతిధులు ఎం.వి శేషయ్యను. ఇనుగూరు బాలయ్యను, గుబ్బా సురేష్ని, గుబ్బా లక్ష్మీనారాయణను శాలువాలతో సన్మానించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి కె.గోవిందమ్మ, సిహెచ్.వాణి, ఎ.స్వాతి, వై.చాముండేశ్వరీ, జి.బాష్యలక్ష్మీ దక్కించుకున్నారు.

## సాంప్రదాయబద్దంగా కనుమ



**బిట్రగుంట, జనవరి 16 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ దిగువ భాగాన వున్న గోశాలలో మంగళవారం సాంప్రదాయబద్దంగా కనుమ పర్వదినాన్ని నిర్వహించారు. గోవులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. కోవూరుపల్లి గ్రామ పోలేరమ్మ గుడిలో కూడా కనుమ సందర్బంగా ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన వారు పొంగళ్లు పెట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు.

## బీద, ప్రతాప్‌రెడ్డిలను గజమాలలతో సత్కారం



**కావలి, జనవరి 16 ప్రభాతవార్త** కావలి పట్టణ పెద్దపవని రోడ్డులో సంక్రాంతి సందర్బంగా సాంస్కృతిక కార్యక్రమాల్ని 20 ఏళ్లుగా స్నేహ యూత్, ఫ్రెండ్లీ యూత్ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో భాగంగా వెంకటేశ్వర హాలు వద్ద ఏర్పాటు చేసిన స్నేహ యూత్, సాయిమహల్ సెంటర్‌లో ఫ్రెండ్లీ యూత్‌ల ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలను గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి భుజాలపై ఎత్తుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. వారిద్దరు కావలి ప్రాంతాన్ని కలుగోళమ్మ తల్లి రక్షించాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వుండాలని కోరారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల వల్ల ఈ ప్రాంతం జనంతో కిక్కిరిసిపోయింది. రాకపోకలు కూడా కష్టతరంగా మారాయి. ఈ నేతలు ఇద్దరు జనం మధ్యలో అభివాదం చేస్తూ వెళ్లారు.

## టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డికి గజమాలతో ఘన సత్కారం



**కావలి, జనవరి 16 ప్రభాతవార్త** కావలి పట్టణ పెద్దపవని రోడ్డులో సాంస్కృతిక కార్యక్రమాల వేదికలపై కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని నిర్వాహకులు గజమాలతో, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. యువకులు పెద్దఎత్తున కేరింతలు కొడుతూ కావ్యకు స్వాగతం పలికారు. ఆయనను భుజాలపై ఎత్తుకుని కావ్య జిందాబాద్ అన్న నినాదాలతో హోరెత్తించారు. స్నేహ యూత్, ఫ్రెండ్లీ యూత్ నిర్వాహకులకు తన మద్దతు ఎల్లవేళలా వుంటుందని హామీ ఇచ్చారు. కావ్య ప్రసంగం యువకుల్ని ఉత్తేజపరిచింది. మేళతాళాల మధ్య కావ్యకు స్వాగతం పలికారు. నృత్యకారులు ఆయను మధ్యలో వుంచి నృత్యం చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డే సిఎం
## ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి జనవరి 16ప్రభాతవార్త** భగవంతుడి ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఉందని మరోసారి ఈ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని వైసిపి పార్టీ కార్యాలయం వద్ద 11 మంది వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా పంపిణీ చేసిన సందర్బంగా ఆయన మాట్లాడుతు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అందరు కలిసి జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపిస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని అది ఎప్పటికి జరగదని అన్నారు. పేద, మద్యతరగతి ప్రజందరికి ఆశీస్సులు జగన్‌మోహన్‌రెడ్డికి ఉందని అన్నారు. టిడిపి వైపు కోటిశ్వరులు ఉన్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమా పధకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈనెల 20 వ తేది రాజుపాళెంలో 40 మంది వేదపండితులతో ఉదయం 6 గంటల నుండి సాయింత్రం 6 గంటల వరకు రాజుపాళెంలో శ్రీ నారికేళ సహిత రసలింగేశ్వర పాదరసం మహారుద్రాభిషేకం చేపట్టడం జరిగిందని చెప్పారు. లక్షా 108 టెంకాయాలు, లక్షకుంకుమార్చన, లక్షబిల్వార్చనతో పాటు సుదర్శన యాగం కూడా చేయిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. పాదయాత్రలో చెప్పిన విధంగా పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరోసారి తప్పకుండా సిఎం చేసుకునేందుకు ప్రజలందరు తరలిరవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకర్గ యువజన అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి సినిగాయాకులు వందేమాతరం శ్రీనివాస్, తెలంగాణా గద్దరతో పాడించిన పాటలు నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజతో ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, నాయకులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మేనకూరు సీతారామిరెడ్డి చెర్లో సతీష్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ, కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ షకిలా బేగం, బిట్రగుంట ప్రమీలమ్మ, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, రహమత్‌భాషా, యానాధిరెడ్డి, చీర్ల ప్రసాద్‌యాదవ్, మైనార్టీనాయకులు రసూల్, ఎస్‌సిసెల్ కన్వీనర్ బట్టా ప్రవల్లిక, బట్టా విల్సన్, రాచూరు సత్యనారాయణ, కాగులుపాడు నాయకులు వినోద్, కత్తిమహేష్, కంతా అనంతమ్మ, మైనార్టీనాయకులు పఠాన్ మహబూభాషా, డాక్టర్ అల్లాబక్షు, కౌన్సిలర్ శ్రీదేవి, పెంచలయ్య, లఘంతోటి మస్తానయ్య, హరిప్రసాద్, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ రమేష్‌రెడ్డి, సేవాదళ్‌నాయకులు పత్రిబాబు పలువురు వైసిపినాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.



## విష్ణాలయంలో వైభవంగా జరిగిన గోదాదేవి కళ్యాణం



**కావలి, జనవరి 16 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీకాంత స్వామి (విష్ణాలయం) ఆలయంలో గోదాదేవి కళ్యాణం ఎంతో వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక అర్చకులు నారాయణం రామాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య గోదాదేవి కళ్యాణం కనుల పండుగగా జరిగింది. భక్తులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట మల్లికార్జున కృష్ణమోహన్ దంపతులు పాల్గొన్నారు.

## చుంచులూరులో క్రికెట్ పోటీలు



**మర్రిపాడు ,జనవరి16,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం చుంచులూరులోని చీలపోగు మల్లెంకొండయ్య జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈపోటీల్లో చుంచులూరు హోమ్ టీం విజయం సాధించింది. మంచాలపల్లి జట్టు రన్నర్స్‌గా నిలిచింది. మొదటి బహుమతి విజేతలకు 10,116 రూపాయలు, బోటిక శ్రీనివాసులు ద్వితీయ బహుమతి విజేతలకు 5,116 రూపాయలు చీలపోగు పెద్ద కొండయ్య నగదు బహుమతి అందజేశారు. ఈ టోర్నమెంట్‌కు చీలపోఒగు చిన్న కొండయ్య భోజన వసతి ఏర్పాటు చేశారు. బాల్స్ ఇతర ఖర్చులు చీలపోగు శివ అందజేశారు. ఈసందర్భంగా గంగవరపు శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని క్రీడలు మానసిక వాకాసానికి దోహదం చేస్తాయని, క్రీడల వలన మానవ సంబంధాలు మెరుగు పడతాయన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతి ట్రోఫి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు కలిశెట్టి రాజేంద్రకుమార్, ఇందూరు విష్ణుకుమార్‌రెడ్డి, ఈదల పెద్ద కొండయ్య, యలగాల వెంకట రమణయ్య, మురుకూటి సుబ్బఆరెడ్డి, చుంచులూరు యూత్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం



**వింజమూరు ,జనవరి16,ప్రభాత వార్త :** వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సంద ర్భంగా స్వామి వారికి, గోదాదేవికి కళ్యాణం నిర్వహించారు. వేకు వజామునే స్వామివారికి , అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధరకాల పుష్పాలతో అలంకరించారు. ఉభయ కర్తలుగా సత్యనా రాయణ షాపింగ్‌మాల్ యాజమాన్యం ఏల్చూరి సతీష్‌కుమార్-లక్ష్మీతులసి వారి కుమారుడు సంజయ్‌కుమార్, నిత్యసారికలు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్తలు కాసా రాఘవ రెడ్డి, రవీంద్రా రెడ్డిలుస్వామివారి కళ్యాణ ఏర్పాట్లు గావించారు. ఆలయ ప్రధానార్చకులు తిరుమలా చార్యులు, కుమారా చార్యులు ధనుర్మాసంలో 16వ పాసురానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, ఈ పాసురంలో స్వామి వారికి, అమ్మవారికి కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహిస్తారన్నారు. హిందూధర్మంలో ధనుర్మాసానికి అత్యం త పవిత్ర మాసంగా పూజలు నిర్వహిస్తారన్నారు. వెంకటేశ్వరస్వామిని పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం ఉందన్నారు. శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో చెప్పినట్లు మాసనం మార్గ శిరోషహంఅన్ని మాసాలకన్నా మార్గశిరమాసం చాలా విశేషమైందన్నారు. అటువంటి మార్గశిర ధనుర్మాసం దేవస్థానంలో నిత్యపూజలు, సుప్రభాతసేవ, తిరుప్పావై అర్చన సేవా కాలం , నివేదన మంగళ శాసనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మాసంలో భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకొని స్వామివారి కృపాకటాక్షాలు పొందుతారన్నారు.

## రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావుచే క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు టౌన్, జనవరి 16, ప్రభాతవార్త** బీసీ సంక్షేమ సంఘం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో పలువురు సంఘ నాయకులు, సభ్యులు సంక్రాంతి, కనుమ, పండుగలను పురష్కరించుకుని మంగళవారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీదకు పూలకుండీ ఇచ్చారు. బీసీలు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. అనంతరం బీద మస్తాన్‌రావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్క రించారు. అలాగే సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకమును పంపిణీ చేశారు. దేవరాల సుబ్రహ్మణ్యం, బీసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పలమాల శ్రీహరిరరావు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు, బీసీ ఎం ప్లాయిస్ అధ్యక్షులు సుంకు వెంకటేశ్వర్లు, యూత్ ప్రెసిడెంట్ కిరణ్, సిటీ ప్రెసిడెంట్ వాసు, రూరల్ ప్రె సిడెంట్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కొవ్వూరు ప్రెసిడెంట్ గోపాల్, జనల్ సెక్రటరీ మాల్యాద్రి, శైలజ, వైస్ ప్రెసి డెంట్ సలీం, కోఆర్డినేటర్ భాస్కర్‌గౌడ్, ఎంప్లాయిస్ శ్రీధర్, నాగేశ్వరరావు, సుకుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పేర్నాటిచే ఆర్.సి.డి.ఎస్ క్యాలండర్ అవిష్కరణ

**అకిలివలస(రాపూరు), జనవరి16ప్రభాతవార్త** వైయస్ఆర్‌సిపి రాష్ట ప్రధాన కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి చే మంగళవారం రెడ్డి కమ్యూనిటీడెవలప్‌మెంట్ సోసైటీ క్యాలండర్ అవిష్కరింప చేశారు. ఈ సందర్బంగా రెడ్డి కమ్యూనిటీ నాయకులు పేర్నాటిని రాపూరు మండలంలోని అకిలివలస గ్రామంలోని ఆయన ఫామ్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి ఆయనకు కనుమ పండుగ శుబాకాంక్షలు తెలిపారు. అనంతరం పౌండేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలనుశ్యాంప్రసాద్ రెడ్డికి వివరించారు. ఈ సందర్బంగా శ్యాంప్రసాద్ రెడ్డి సోసైటీ సభ్యులకు పేర్నాటీ నేచురల్ ఆర్గానిక్‌ప్రోడక్ట్స్ ప్యాకెట్‌లను ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.డి.ఎస్ రైతు విభాగం రాష్ట ఆధ్యక్షులు జలదంకిమదన్ మోహన్ రెడ్డి, పాదర్తి రాధాక్రిష్ణా రెడ్డి, దువ్వూరు రమణా రెడ్డి, దువ్వూరు అవినాష్ రెడ్డి, రామలింగా రెడ్డి, కేతా అమర్‌నాథ్ రెడ్డి, గూడలి హనుమంత రెడ్డి, మచిరెడ్డి యుగంధర్ రెడ్డి, చిల్లకూరు కోదండ డామి రెడి, చిల్లకూరువెంకట రెడ్డిలు వున్నారు.

## ఘనంగా కనుమ వేడుకలు



**వింజమూరు, జనవరి16, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో సంక్రాంతి వేడుకల్లో ఒకటైన కనుమ పం డుగను మంగళవారం ప్రజలు అంత్యంత వేడుకగా నిర్వ హించారు. కనుమ పండుగ రైతులకు , పశువులకు సంబంధించినది. రైతులు తమ పశువులను ఉదయాన్నే శుభ్రం చేసి కొమ్ములకు రంగులు పూసి అలంకరించారు. వ్యవసాయం ప్రధానంగా ఉన్న రైతులకు పశువులే ము ఖ్య ఆధారం కనుక పశువులు చల్లగా ఉంటే రైతన్నలకు తమ పనులు సజావుగా సాగుతాయని నమ్మకం. అ లాంటి పశువులను అలంకరించి పూజలు నిర్వహిం చారు. పొలాల్లో దిష్టి తగలకుండా శీత కుండలను ఏర్పాటు చేశారు. కనుమ పండుగతో సంక్రాంతి ముగిసింది.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**బుచ్చి జనవరి 16 ప్రభాతవార్త** క్రీడలు మాసనిక ఉల్లాసాన్ని ఆత్మస్తైర్యం పెంపొందిస్తుందని డాక్టర్ చీదరాల చెన్నయ్య చెప్పారు. సంక్రాంతి పర్యదినం సందర్బంగా నారాయణపురం (దక్షణమిట్ట)లో జరిగిన చెడుగుడు పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేసిన సందర్బంగా ఆయన మాట్లాడుతు క్రీడలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు కూడా క్రీడలను ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాల లాంటి కార్యక్రమాలు చేపట్టి గ్రామీణ స్దాయిలో క్రీడలను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలోప్రధమ బహుమతి మోర్ల శ్రీనివాసులు 5016 రూపాయాలు, ద్వితీయ బహుమతి ఉప్పురామారావు 3016, తృతీయ బహుమతి పిర్ల హాజరత్తయ్య 2016 రూపా యాలతోపాటు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. యువత ఒక లక్ష్యంతో బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో బుచ్చి, దగదర్తి, సంగం మండలాల క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## అట్టహాసంగా "ముక్కాల" జన్మదిన వేడుకలు




**నెల్లూరు, జనవరి16 ప్రభాతవార్త-విద్య** ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాద్ జన్మదినోత్సవ వేడుకలను ఆయన అభిమానులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య సభ్యులు మంగళవారం నగరంలోని స్థానిక ఆయన కార్యాలయంలో అట్టహాసంగా జరపుకున్నారు. భారీ కేక్‌ను కట్‌చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. బాణా సంచాపేల్చి వారి అభిమానాన్ని చూ పించారు. అనంతరం నగరంలోని ప్రధాన కూడళ్లలో అన్నదాన, వస్త్రదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కాల మాట్లాడుతు తమ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తనను ఆశీర్వదించిన అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తమపై అభిమానులు, కార్యకర్తలు పెట్టుకున్న నమ్మకాన్ని నిల బెట్టుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గెలుపేలక్ష్యంగా పనిచే స్తామని స్పష్టంచేశారు. అలాగే క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సైతం శక్తివంచన లేకుండా కృషిచేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, డిప్యూటీమేయర్ రూప్‌కుమార్‌యాదవ్, సింహపురి స్పోర్ట్స్ పౌండేషన్ కార్యదర్శి నిమ్మల వీర వెంకటేశ్వర్లు, ముక్కాల ప్రేమ్‌కుమార్, సాగర్, జిల్లా క్రీడాధికారి యతి రాజ్, సీనియర్ అధికారి విజయ్‌కుమార్ .పలు క్రీడా అసోసియేషన్‌ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పసుపులేటి దంపతులకు ఘనసత్కారం

**కావలి, జనవరి 16 ప్రభాతవార్త** కావలి పట్టణం సినిమా హాలు రోడ్డులోని స్నేహ యూత్, ఫ్రెండ్లీ యూత్ సాంస్కృతిక కార్యక్రమాల వేదికలపై నిర్వాహకులు పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్, ఆయన సతీమణి సుగుణమ్మలను గజమాలలతో ఘనంగా సత్కరించారు. దుశ్శాలువాలతో సత్కరించారు. వారికి భారీ స్వాగతం పలికారు. పసుపులేటి దంపతులు అందరిని ఆకర్షించారు. కావలి నియోజకవర్గ అభివృద్దే తమ ధ్యేయమంటూ తెలిపారు.

## మహా రుద్రాభిషేకం ఈ నెల 20న



**కోవూరు జనవరి 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠం అధిష్టించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఈ నెల 20వ తేదిన 40 మంది వేద పండితుల పర్య వేక్షణలో కొడవలూరు మండలం నారునత రాజుపాలెం గ్రామంలో శ్రీనారికేళ సహిత దశ లింగేశ్వర మహా రుద్రాభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రుద్రాభిషేక కార్యక్రమంలో లక్ష కొబ్బరికాయలు, లక్ష రుద్రాక్షలు, లక్ష బిల్వార్చన, లక్ష కుంకు మార్చనతో పాటు సుదర్శన యాగం కూడా నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ పూజా కార్యక్రమానికి కోవూరు నియోజకవరనగ పరిధిలోని ప్రజలు వేలాదిగా పాల్గొని పరమశివుని అమ్మవార్ల ఆశీస్సులు పొంది విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## కోటూరుపాడులో స్మశానానికి దారి చూపండి



**కోటూరుపాడు(రాపూరు), జనవరి16ప్రభాతవార్త** మండలంలోని సిద్దవరం గ్రామ పంచాయితీ పరిధిలోని కోటూరుపాడు గ్రామంలో స్మశానానికి దారి చూపాలని గ్రామస్తులు కోరారు. గతంలో తమ గ్రామానికి వున్న స్మశానానికి వున్న దారిని గ్రామానికి చెందిన కోందరుఅక్రమించుకున్నారన్నారు. దీంతో గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశానానికి దారి లేక గోడవలు పెట్టుకోని అంత్యక్రియలుచేసుకోవాల్సిన పరిస్ధితి నెలకోనివుందన్నారు. ఈ విషయమై ఎన్ని సార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినవారిలో స్పందన లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే తమ గ్రామ స్మశానికి దారి చూపాలని గ్రామస్తులు కోరారు.